
భారతీయ చిత్రలేఖనం.. సంప్రదాయాలు!

ప్రకృతిలో ప్రతి వస్తువు సౌందర్యాన్ని కలిగి ఉంటుంది. పక్షులు మధురమైన ఆలాపనలు చేస్తాయి. కవులు పాటలు రాస్తారు. చిత్రకారులు చిత్రాలు చిత్రిస్తారు. కళాకారుడు అతి సామాన్యమైన వస్తువులో కూడా సౌందర్యాన్ని దర్శించి, దానికి రూపం ఇస్తాడు. కవి శబ్దాల్లో.. సంగీతకారుడు నాదంలో.. నాట్యకారుడు కదలికలో.. చిత్రకారుడు రేఖలు, రంగుల్లో రూపాలను ఇస్తాడు. కళలు మానవ సంస్కృతికి నిదర్శనాలు. ఒక జాతిని, సమాజాన్ని పూర్తిగా మనం అర్థం చేసుకోవడానికి.. ఆయా కాలాలకు సంబంధించిన కళలను పరిశీలించి, అవగాహన చేసుకోవడం అవసరం!!

ప్రాచీనకాలంలో.. ఆదిమ మానవుడి నివాసం గుహలు. ఆ మానవుడు సంచార జీవి. స్థిర నివాసం లేదు. భారతదేశ ప్రాచీనకాల అవశేషాలను పరిశీలిస్తే... ఆదిమ మానవుడు గుహల గోడలపైనా, కొండ వాలులోని రాళ్లపైనా, బండరాళ్లపై, పలకరాళ్లు, కొమ్ములు-ఎముకలు, మట్టిపాత్రలపై గీసిన రేఖాచిత్రాలు మనకు కనిపిస్తాయి. జంతువుల వైఖ రులను, భంగిమలను, వాటి అలవాట్లను గమనించిన ప్రాచీన మానవుడు.. తన భావాలకు రేఖాకృతి ఇచ్చాడు. వీటిని మనం రేఖా చిత్రాలని భావించవచ్చు. ఆ చిత్రాలను గీయడానికి రాళ్లు, బొగ్గులను వాడారు. చితకగొట్టిన వెదురు పీచు, ఈతపుల్లలు లేదా జంతువుల వెంట్రుకలను కుంచెలుగా చేసుకుని ఉండొచ్చు. మరికొన్నిచోట్ల గుహల బండరాళ్లపై సూదిలా ఉన్న రాళ్లతో, లేదా సూదిలా ఉన్న ఎముకలతో గీతలు గీసి ఉండొచ్చు. ఇటువంటి గుహలను స్పెయిన్ లోని 'ఆల్టయిరా'లో క్రీ.శ 1879లో కాకతాళీయంగా కనుగొన్నారు. నిపుణులు వీటిని విశ్లేషించి..క్రీ.పూ.16,000 నాటివని తేల్చారు. ఇలాంటి చిత్రాలు భారత్, ఆఫ్రికాలలో కూడా కనిపిం చాయి.

గుహ చిత్రలేఖనం ఆధారాలు:

చరిత్ర పూర్వయుగం నుంచి భారతదేశంలో గుహ చిత్రలేఖ నానికి సంబంధించిన కొన్ని ఆధారాలు లభించాయి. మధ్య ప్రదేశ్‌లోని కౌమూరు ప్రాంత గుహలలోను.. రాయగర్ ప్రాంతంలో ఉన్న సింగ వపూర్ కొండలలో ఎరుపు రంగులలో మనుషుల, జంతువుల చిత్రా లు చిత్రించారు. మీర్జాపూర్ (ఉత్తరప్రదేశ్) ప్రాంతంలోని కొన్ని గుహ లలో ఇటువంటి చిత్రాలు కనిపించాయి. ఈ గుహలలో ఆదిమ మాన వుడు జంతు వులను వేటాడే దృశ్యాలు కనిపిస్తాయి. కొత్త రాతియుగం లో మనిషి నివాసాలని భావించిన కొన్ని ప్రదేశాలలో.. మట్టి రంగులు



కలిపిన వర్ణ ఫలకాలు చాలా ఉన్నాయి. కొత్త రాతియుగం పూర్వం నుంచే భారతదేశంలో రేఖా చిత్రాలు న్నాయి. ప్రాచీన గణ రాజ్యాల కాలంలో భారతం- రామాయణ గ్రంథాలను క్రోడీకరించడం జరిగిం ది. వాటిని పరిశీలిస్తే.. మహాభారతంలో ఉప్రా కన్యకు తన చెలికత్తె చిత్రలేఖనం నేర్పుతుంది. దుష్యంతుడు శకుంతల చిత్రాన్ని చిత్రించి నట్లు సాహిత్యంలో ఉంది.

వాత్స్యాయన కామసూత్రాలపై యశోధరుడు రాసిన వ్యాఖ్యానం లో చిత్రలేఖన కళ గురించి వివరించాడు. ప్రాచీన చిత్రలేఖన కళను 'షడంగాలు' పేర్కొన్నారు.రూపభేద, ప్రమాణ, భావ, లావణ్యయో జన, సాదృశ్య, వర్ణికా భంగమలను యశోధరుడు విపులంగా చర్చిం చాడు. అదేవిధంగా విష్ణు ధర్మోత్తరంలో చిత్రకళా మూల సూత్రాలను గురించి వివరణ ఉంది. విశాఖదత్తుని 'ముద్రా రాక్షసం'లో భిత్తి చిత్రా ల ప్రస్తావన ఉంది. బుద్ధఘోషుడు బౌద్ధ రచనలను బట్టి,జానపద చిత్రణ, చరణ చిత్రాలని పేర్కొన్నాడు. ఆనాడు చిత్రాలు చిత్రించిన రీతిని బట్టి లేప్యచిత్రాలు, లేఖ్యచిత్రాలు, ధూళిచిత్రాలు తదితర రీతు లుగా వర్గీకరించారు. వాటి భావాలను అనుసరించి, సత్యవైణిక, నాగ ర, మిశ్రమాలని విభజించారు. చారిత్రక యుగంలో మొట్టమొదట రామగర్ కొండలలోని సీతాబెంగా(జోగీమార్) గుహలలో, పసిమి, జేగురు రంగులలో వజ్రలేపన పద్ధతిలో చిత్రించిన చిత్రాలు న్నాయి. వీటి కాలం క్రీ.శ 2వ శతాబ్దానికి చెందినవని పండితుల అభిప్రాయం. పురాతత్వ శాస్త్రం ఆధారంగా మనకు కుడ్య చిత్రాలు, లఘు చిత్రాలు, గ్లాసు చిత్రాలు,చర్మ చిత్రాలు,వస్త్రాలపై చిత్రించిన చిత్రాలు, కాన్వాసు చిత్రాలు వివిధ రకాలైన చిత్రలేఖనా పద్ధతులు గోచరిస్తాయి. చిత్రాల లో రేఖలు-రంగులు ప్రాధాన్యంతో చిత్రించేవి కొన్ని ఉంటాయి. పూర్వకాలంలో రేఖా చిత్రాలనే అధికంగా చిత్రించారు. చిత్ర నిర్మాణా నికి మాధ్యమాలు కొన్ని ఉన్నాయి. అవి : జలవర్ణాలు, తైలవర్ణాలు, టెంపెరాలు, పాస్టల్ వర్ణాలు, ఇంకా రంగు సిరాలు, రంగు పెన్సిళ్లు మొదలైనవి. ఒక్కొక్క మాధ్యమానికి ఒక్కొక్క గుణం ఉంటుంది.

ఆఖ్యాయికా చిత్రాలు:

చిత్ర నిర్మాణంలో వ్యక్తుల రూప చిత్రాలు, ఆఖ్యాయికా చిత్రాలు, ప్రకృతి చిత్రాలు అని మూడు విధాలుగా చిత్రిస్తారు. ఆఖ్యాయికా

చిత్రణలో ఒక కథ, సంఘటనను చిత్రిస్తారు. నిత్యజీవితంలో జరిగే అనేక సన్నివేశాలు ఈ చిత్ర రచన ముఖ్య ఉద్దేశం. వ్యక్తులలోని ప్రధాన స్వభావాలను, ముఖ పోలికలను సహజంగా చిత్రించే వాటిని 'మూర్తిరూప' చిత్రాలని అంటారు. కొండలు, కోనలు, చెట్లు-చేమలు, బయళ్లు, సెలయేళ్లు, సాయం-సంధ్యా కాలాలు, మేఘాలు-సముద్రాలు 'ప్రకృతి చిత్రాల' రచనలోకి వస్తాయి. ఇటువంటి చిత్ర రచనా పద్ధతులు, రీతులు.. భారతదేశంలో వివిధ కాలాలలో వివిధ రాజుల కాలాలలో.. విభిన్న రీతుల చిత్రాలు దేవాలయ గోడలు, పై కప్పులు-స్తంభాలు-లోకప్పు భాగాలలో చిత్రించారు.

పై గ్రంథాలన్నీ దక్షిణ భారతదేశంలోనే వెలువడ్డాయి. ఈ గ్రంథాలలో సంగీతం, నాట్యం, వాస్తు, వ్యాకరణం, శిల్పం, చిత్రలేఖనాల గురించి వివరించారు. చిత్రాలలో విభిన్నమైన ప్రక్రియలు, రంగుల ప్రస్తావన, చిత్రించవలసిన విధానాన్ని, చిత్రాలలో 'షడంగాలు', నవరసాలు, నాయిక- నాయక- లక్షణాలు, భంగిమలు, కుంచెలు - ఏయే వస్తువుల నుంచి రంగులను తయారు చేసేవారో వివరించారు. ఉదా: శంఖాన్ని కాల్చితే తెలుపు రంగు, మసి నుంచి నలుపు రంగు, లక్కనుంచి ఎర్ర రంగు, పూల పుప్పొడి నుంచి పసుపు రంగు మొదలైన ఎన్నో విషయాలు వివరించారు. ఈ గ్రంథాలన్నీ సంస్కృత భాషలోనే ఉన్నాయి. తెలుగు సాహిత్యంలో కూడా చిత్రకళా విశేషాలను తెలిపే కొన్ని గ్రంథాలున్నాయి. అవి... నన్నెచోడుడు రాసిన 'కుమారసంభవం', శ్రీనాథుని కాశీఖండం, పల్నాటి వీరచరిత్ర, శృంగార నైషధం, పోతనామాత్యుని 'భాగవతం', పింగళి సూరన 'కళాపూర్ణోదయం', శ్రీకృష్ణదేవరాయల 'ఆముక్త మాల్యద', అబ్బయామాత్యుని అనిరుద్ధ చరిత్ర, చేమకూర వేంకట కవి సారంగధర చరిత్ర, విజయ విలాసం తదితర అనేక గ్రంథాలలో చిత్రలేఖనం, చిత్రకారుల గురించి వర్ణనలున్నాయి. ఎరుపు, పసుపు, నలుపు రంగులలో చిత్రించారు. అవన్నీ మానవుడు జంతువులను వేటాడే దృశ్యాలే! వ్యక్తులు, బాణాలు, బల్లేలూ, ఈటెలు వంటి బొమ్మలను చిత్రించారు. అవి క్రీ.పూ. పదివేల సంవత్సరాల నుంచి 5 వేల సంవత్సరాల నాటివని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

సింధు నాగరికత చిత్రాలు:

ప్రపంచంలో అతి ప్రాచీనమైన నాగరికతలు నాలుగు. అవి.. చైనా, ఈజిప్టు, సుమేరు, హరప్పా-సింధు నాగరికతలు. భారతదేశంలో సింధు నాగరికత క్రీ.పూ. 2300 నుంచి క్రీ.పూ. 1750 వరకు అభివృద్ధి చెందింది. హరప్పా- మొహంజో దారోలు రెండు ప్రాచీన పట్టణాలు. అవి ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉన్నాయి.

పాచీన చిత్ర కళపై రాసిన గ్రంథాలు:

1) వ్యాస మహర్షి, 'విష్ణు దర్మోత్తర పురాణం'
2) క్రీ.శ.12వ శతాబ్దం నాటి భోజుని 'సమరాంగణ సూత్రధార'
3) క్రీ.శ.13వ శతాబ్దం సోమేశ్వరుని 'అభిలాషితార్థ చింతామణి'
4) 'శివతత్త్వ రత్నాకరం'
5) శిల్పరత్న
6) నారద శిల్ప
7) సరస్వతీ శిల్ప
8) ప్రజాపతి శిల్ప

కొండ గుహలు-కేంద్రాలు :

1) ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్ 'బాందా' గుహలలో చిత్రలేఖనాలు కనిపించాయి
2) వింధ్య పర్వతాలలోని మహాదేవకొండ గుహలు
3) ఒరిస్సాలోని యోగీమఠం గుహలు
4) మధ్యప్రదేశ్‌లోని సింగనపూర్
5) దక్షిణ కర్ణాటకలోని బళ్లారి కాఫ్‌గల్లు
6) మలబారు ప్రాంతంలో 'వైనాడ్' ఎడకల్ గుహలలో ఆదిమ మానవులు చిత్రించిన చిత్రాలున్నాయి.

జైనమతం బిట్స్ :

1) వర్ధమాన మహావీరుని శిష్యులను ఏమని పిలుస్తారు?
జవాబు : గంధరులు
2) మొదటి జైన సంఘం సమావేశం ఎక్కడ జరిగింది? దాని అధ్యక్షుడెవరు?
జవాబు : పాటలీపుత్రంలో, సూలభద్రుడు
3) 'కల్ప సూత్రాలు' ఏ మతానికి చెందినవి?
జవాబు : జైనమతం
4) జైనమతాన్ని మొదట ఆదరించిన మగధ పాలకుడెవరు?
జవాబు : అజాత శత్రువు
5) 'సల్లేఖనం' అంటే ఏమిటి? అది ఏ మతానికి చెందినది?
జవాబు: ఉపవాసంతో శరీరాన్ని కృశింపచేయడం, జైనమతానికి
6) జైనుల పవిత్ర గ్రంథాలను ఏమని పిలుస్తారు?
జవాబు: అంగాలు
7) 'బసదీలు' అంటే ఏమిటి?
జవాబు: జైన దేవాలయాలు
8) మొట్టమొదట జైన గ్రంథాలు ఏ భాషలో రాశారు?
జవాబు: ప్రాకృత భాషలో
9) జైనులు పూజించే స్త్రీ దేవత పేరేమిటి?
జవాబు: విద్యాదేవి
10) సల్లేఖనం పాటించిన మౌర్య రాజెవరు?
జవాబు : చంద్రగుప్త మౌర్యుడు
11) దక్షిణ భారతదేశంలో ప్రఖ్యాతి గాంచిన జైన పుణ్యక్షేత్రం ఏది?
జవాబు : శ్రావణబెల్గొళ (కర్ణాటక)
12) రుగ్వేదంలో ప్రస్తావన ఉన్న జైనుడి పేరేమిటి?
జవాబు: అరిష్టనేమి

13) జైన మహావీరుడు తన బోధనలను ఏ భాషలో ప్రభోదించాడు?

జవాబు : అర్ధమాగధి

14) వర్ధమాన మహావీరుని చిహ్నమేది?

జవాబు : సింహం

15) జైనమతంలో పంచసూత్రాలేవి?

జవాబు : సత్యం, అహింస, అపరిగ్రహ,అనస్తేయ బ్రహ్మచర్యం

16) మహావీరుడు ప్రతిపాదించిన 'త్రిరత్నాలు' ఏవి?

జవాబు : సరైన విశ్వాసం, సరైన జ్ఞానం, సరైన నడవడి

17) 'తీర్థంకరుడు' అంటే?

జవాబు : మోక్షానికి మార్గదర్శకుడు

18) జైనమతంలో మొదటి తీర్థంకరుని పేరేమిటి?

జవాబు : వృషభనాధుడు

19) జైనుల అతి పవిత్రమైన సాహిత్యం ఏది?

జవాబు : అనుస్తుతి

20) నిర్గంధులని ఎవరిని పిలుస్తారు?

జవాబు : జైనులను